రెండవవాడు: మా దేశంలో అందరూ ముక్కుతో తింటారు తెలుసా?

మొదటివాడు: నిజమా!? అదెలాగ?

రెండవ వాడు: పూర్తిగా ముక్కుతో కాదు; దానికి కాస్త కిందుగా ఉన్న నోటితో తింటారంతే!

# ఒన్ మినిట్!

గురువుగారు: శిష్యా! నేను ఢిల్లీకి వెళ్ళాలి, రైలెంతకుందో ఫోన్ చేసి కనుక్కో!

శిష్యుడు: సరేనండీ. (స్టేషన్ కు ఫోన్ చేసి-) అయ్యా! ఢిల్లీకి రైలెంతకుందో చెప్తారా అండీ?

రైల్వే క్లర్కు: వన్ మినిట్ ప్లీజ్

శిష్యుడు: (మరుక్షణం, ఫోన్ పెట్టేసి గురువుగారి దగ్గరికెళ్ళి) వన్ మినిట్లో ఉందట స్వామీ!

గురువుగారు: ఆ!!!








# స్వాగతం

2008 పోయి 2009 వచ్చేసింది. ఇంకో రెండు మూడు నెలల్లో పరీక్షల కాలం మొదలవుతుంది.

రకరకాల పరీక్షలు.

చిన్న చిన్న పిల్లలకు యల్. కె. జి పరీక్షలు.

పెద్ద పిల్లలకు యంసెట్ పరీక్షలు, జేయీయీలూ.

మరింత పెద్ద పిల్లలకు మరిన్ని రకాల సెట్లు.

ఇవన్నీ పిల్లల తల్లిదండ్రులకు పరీక్షలు.

వీటన్నిటికోసం దీక్షగా చదవటం మొదలెట్టి వుంటారు అందరూ, ఈ పాటికే.

గతంలో ఒక ప్రశ్న తరచు అడుగుతుండేవారు- " ఒరే! నువ్వెందుకు చదువుతున్నావురా?" అని. "విజ్ఞానాభివృద్ధికి" అని చెప్తే

మెచ్చుకునేవాళ్ళు. ఆ రోజుల్లో అదే నమ్మకం: " చదువుకుంటే విజ్ఞానం పెరుగుతుంది; అలా మనకు, విజ్ఞానానికీ రెండందాలా మేలు జరుగురుతుంది" అని.

తర్వాత్తర్వాత, చదువుకునేది "ఉద్యోగం సంపాదించుకునేందుకు" అని చెప్పడం రివాజైంది. 'ఎలాంటి ఉద్యోగంకావాలంటే అలాంటి చదువు చదవాలి.'

ఇప్పుడు పరిస్థితి ఇంకా మారింది. పొట్టకూటికోసం చదవాలి. బ్రతకాలంటే చదవాలి. చదువులేకపోతే బ్రతకలేం గనుక చదవాలి. ఏం చదివితే బ్రతకొచ్చో అది మాత్రం చదివితే చాలు. ప్రస్తుతం కంప్యూటర్లది రాజ్యం- కనుక పిల్లల్ని ఆరేళ్ల వయసులోనే కంప్యూటర్ పండితులుగా తయారుచేస్తే సరిపోతుందన్న భావన! సాంఘిక శాస్త్రాలు, భాషా విజ్ఞానాలు, సంగీత వాయిద్యాలు, కథలు-కాకరకాయలు, ఇంట్లో పని, పశువుల్నీ- పంట మొక్కల్నీ జాగ్రత్తగా చూసుకోవటం- ఇవన్నీ వృధా అన్న భావన!

అందుకేనేమో, ఈ మధ్యచాలా మంది మనుషులే మృగాల మాదిరి తయారవుతున్నారు. యాసిడ్లూ, బాంబులూ, తుపాకులూ అంటూ మారణకాండలకు ఒడిగట్టగల్గుతున్నారు.

చాలా మంది నవ్వటం కూడా మరచిపోతున్నారు. ఎప్పుడూ ఏవేవో ఆలోచనలతో కొట్టు మిట్టాడుతూ భారంగా బ్రతుకుతున్నారు.





పోటీలను చూడటానికి వెళ్ళారు ఒకసారి. అక్కడ మైదానంలో ఫుట్ బాల్ ఆడుతున్నారు పిల్లలు. ఆటలో భాగంగా వాళ్ళంతా మైదానంలో బంతిని తన్నుకుంటూ, తోసుకుంటున్నారు. అది చూసిన మంత్రి మైకు దగ్గరికెళ్లి, "ఏమర్రా పిల్లలూ! ఆగండి. ఎందుకలా ఒక్క బంతికోసం అంతమంది తగువులాడుకుంటున్నారు? నేను మీకందరికీ సరిపోయేటన్ని బంతుల్ని తెప్పించే ఏర్పాటు చేస్తానుగానీ, అంతవరకూ మరో ఆటను ఆడండి, చూద్దాం" అన్నాడు.

పిల్లలంతా పక్కున నవ్వారు. అర్థం కాని మంత్రిగారు తలగోక్కున్నారు.

## ఒక అంగుళం క్రింద!

పరదేశస్తులు ఇద్దరు ఒకచోట చేరి ముచ్చట్లు పెట్టుకుంటున్నారు.

వారిలో మొదటివాడన్నాడు: ఒరేయ్! మా దేశంలో విమానాలు చందమామ మీదినుండి పోతాయిరా!

రెండవ వాడు: అవునా, నిజమా!? చందమామ మీదినుండి పోతుంటాయా?

మొదటివాడు: ఒక అంగుళం అటూ ఇటూ అవుతుంటుందేమో, అంతే!

# చెంబట్టుకు

(ఒక అధికారి తన అసిస్టెంటు ఇంటికి ఫోన్ చేశాడు. ఆ ఫోనును అసిస్టెంటు భార్య ఎత్తింది.)

అధికారి: ఏమ్మా! మీ ఆయన ఎక్కడికెళ్ళాడమ్మా?

అసిస్టెంటు భార్య: ఆయన ఇప్పుడు లేరండీ! చెమ్బట్టుకు పోయారండీ.

అధికారి: (మరో మనిషితో) అయ్యో! నాకిప్పుడు ఆ మనిషితో అర్జెంటు పనిఉందే! ఏమయ్యా! నువ్వా చెమ్బట్టు ఎక్కడుందో కాస్త కనుక్కోవయ్యా.

(సరేనని ఆయన వెళ్లి, మరో ఐదు నిమిషాలకు తిరిగొచ్చాడు.)

అధికారి: ఆ, ఏమయ్యా! కనుకున్నావా?

అవతలి మనిషి: ఆ కనుకున్నానండీ! చెమ్బట్టుకు వెళ్ళడమంటే, చెంబు పట్టుకొని బహిర్భూమికి వెళ్ళడమని అర్థమటండీ!

# ఫూల్ బాల్!

చదువురాని మంత్రిగారు ఒకాయన, ఒక పాఠశాలలో జరిగే ఆటల





మీరెవరూ అలా కాకూడదనీ, ఈ కొత్త సంవత్సరం మీ అందరి జీవితాల్లోనూ సంతోషపు జల్లుల్ని కురిపించి, నవ్వులు పండించాలనీ ఆకాంక్షిస్తూ-

మీ కొత్తపల్లి బృందం

# పర్యావరణపరిరక్షణ

*పిల్లల మనసుల్లో ఆలోచనలు చాలా సరళంగా ఉంటాయి. 'చెట్లు లేవు' అంటే ఏం చేయాలి? చెట్లు నాటాలి- అంతే. చెట్లు నాటటం, అందునా పండ్ల చెట్లు నాటటం, అవి బ్రతికేలా చూసుకోవటం ఏమంత సులభం కాదు. అయినా, నరేశ్ ఊహలో ఇదంతా చాలా సులభమైన పని. ఎవరైనా నడుంకట్టి పనిచేస్తే సరిపోతుంది. అలా పనిచేసేది మీరే ఎందుకు కాకూడదు?*

*'చెట్లు నాటిన మనిషి' అన్న పేరుతో జీన్ గైనో రాసిన కథ ఒకటి ఉన్నది. ఒక్క వ్యక్తి చెట్లునాటటం మొదలుపెట్టి కొనసాగిస్తే ఎంత అద్భుతం జరగవచ్చో చెప్పే ఆ కథని అందరూ చదవాలి. నరేష్ రాసిన ఈ చిన్న కథ కూడా, జీన్ గైనో రాసిన కథలాగే, మనందరికీ చెట్లు నాటేందుకు, వాటిని పరిరక్షించేందుకు స్ఫూర్తినిస్తుందని ఆశ.*

*రచన: K.నరేశ్, తొమ్మిదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

అనగా అనగా రామాపురం అనే పల్లెటూరు ఉండేది. రామాపురం అంతా పచ్చని చెట్లు ఉండేవి. ఆ చెట్ల మధ్య రామాపురం చాలా అందంగా కనబడేది. ఆ ఊరికి 10 కిలోమీటర్ల దూరంలోనే 'మదనపల్లె' అనే ఇంకొక పల్లెటూరు ఉండేది. కానీ ఆ పల్లెలో అసలు చెట్లనేవే ఉండేవి కావు.

రామాపురంలోని ప్రజలు సుఖసంతోషాలతో బ్రతుకుతున్నారు. వారికి ఏకష్టం వచ్చినా చెట్లనుండి పండ్లు కోసి పట్టణానికి వెళ్ళి, అమ్మి, వారి





రాము: నువ్వే పెట్టావా!? ఎందుకు?!

రాజు: లేకపోతే వర్షం తగ్గిందో లేదో ఎలా తెలుస్తుంది?

## మంచి బాలుడు!



తల్లి: ఏంట్రా! అప్పుడే వచ్చేశావు?


బన్నీ: టీచరు అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం చెప్పేశానమ్మా! దాంతో ఆవిడ వెంటనే ఇంటికి పంపించేసింది.

తల్లి: (ముచ్చట పడుతూ) మా నాయనే, ఇంతకూ టీచరు ఏం ప్రశ్న అడిగిందిరా?

బన్నీ: తనమీదికి రాయి విసిరిందెవరు, అని అడిగింది. నేనే అని సరిగ్గా చెప్పేశా. వెంటనే పంపించేసింది!

తల్లి! ఆ!!!!!!

B. నాగార్జున, ఎనిమిదవ తరగతి, Z.P.H.స్కూలు, చెన్నేకొత్త పల్లి, అనంతపురం జిల్లా చెప్పిన జోకులు:



మొదటి చీమ: ఒరేయ్! మనం దాన్ని గుద్దేసి చంపేద్దామా?

రెండవ చీమ: ఒద్దులేరా, పాపం! మనమైతే ఇద్దరం ఉన్నాం, అది ఒక్కతే గదా!

# అగ్నిహోత్రుడు



భర్త: ఏమనుకుంటున్నావో ఏమో! నాకు గనక కోపం వస్తే ఈ ప్రపంచం అంతా మాడి మసైపోక తప్పదు!

భార్య: అంత వద్దులే గానీ, ముందు కాస్త ఈ పొయ్యి వెలిగించి చూపండి చాలు!

# అభినవ ఐన్స్టీన్!



రాము: ఒరేయ్ రాజా! నువ్వు పట్టుకున్న గొడుక్కి రంధ్రం పడిందిరా!

రాజు: అది దానంతట అది పడలేదురా, నేనే రంధ్రం పెట్టాను.





కష్టాలు తీర్చుకునేవారు. కాని మదనపల్లెకు మాత్రం కరువుకాటకాలు, దారుణాలు సంభవించేవి. జీవించటం కష్టంగా ఉండేది.

మదనపల్లెనుండి రామాపురం బడికి వెళ్ళేవారు చాలా మంది పిల్లలు. ఆ బడిలో చక్కగా చదువులు చెప్పేవారు. ఆ బడి అన్నా, అందులోని టీచర్లన్నా ఎనలేని అభిమానం ఉండేది చాలామంది పిల్లలకు. అందులో ఒక పిల్లవాడు తన స్నేహితుడితో 'ఒరే, మన పల్లె అంతటా ఎందుకురా, చెట్లే లేవు? రామాపురంలోని ప్రజలలాగా మనంకూడా మొక్కలు నాటి ఊరంతా పచ్చదనంతో నిండేలాచూద్దామా' అని అడిగాడు. 'సరే' అన్నాడు అతని స్నేహితుడు. ఇద్దరూ ఆరోజు సాయంత్రం బడిలో గుంతలు త్రవ్వి, మొక్కలను నాటారు. వారిని చూసిన ప్రజలుకూడా ప్రతి ఇంటిదగ్గరా రెండు మూడు చెట్లు నాటి, నీళ్ళు పోసి పెంచటం మొదలుపెట్టారు.

కొన్ని నెలలకు చెట్లన్నీ పెద్దవై నిలదొక్కుకున్నాయి. మూడు-నాలుగేళ్ళు గడిచేసరికి అవి పెద్ద పెద్ద మానులై, పూతపూసి, కాయలు కూడా కాయటం ప్రారంభించాయి. కాయలు తీయని పండ్లైనాయి. అప్పుడు స్నేహితులిద్దరూ "ఒరే, మనం మొక్కలను నాటినందుకు మన పల్లె అంతా పచ్చదనంతో అందంగా కనిపిస్తోంది. ఇలా ప్రతిఒక్కరూ ఒక మొక్కను పెంచితే అవే రేపటికి వృక్షాలై మన జీవనానికి ఆధారాలౌతాయి. అంతేకాదు చెట్లను

పెంచితే మనం సంతోషంగా, ఆరోగ్యంగా బ్రతకగలం" అని మాట్లాడుకొని, కొంతమంది పిల్లలను ఊరు బయటికి తీసుకొని వెళ్ళి, రోడ్డు ప్రక్కన చెట్లను నాటారు. అవి పెద్దవై, అవీ కాయలు కాసాయి.

ఒకనాడు ఆ పల్లెటూరుకు వ్యవసాయ శాఖా మంత్రి, కలెక్టరు వచ్చి ఊరులోనికి ప్రవేశిస్తూ ఉండగా ఎక్కడచూసినా పండ్లతో నిండిన చెట్లే! వారు ఆ పల్లెను చూస్తుంటే అదంతా పచ్చని అడవిలాగా ఉంది. పచ్చదనం మధ్యలో కనబడుతున్న ఆ పల్లెను చూస్తుంటే వారి మనసులు గాలిలో తేలుతున్నట్లుగా ఉంది. ఆ పల్లెలో అంతటా తిరిగి మురిసిపోయిన వ్యవసాయ శాఖామంత్రి, కలెక్టరు ఆ పల్లె ప్రజలను, ఆ మార్పుకు కారకులైన స్నేహితులిద్దరినీ అభినందించారు.

అలాగే మీరుకూడా, రోడ్లవెంబడి వెళ్ళేటప్పుడు మొక్కల్ని గిల్లకుండా, ఆకుల్ని తుంచకుండా, చెట్లను నరకకుండా ఉండాలి. ప్రతి ఒక్కరూ ఒక ఇంటికి ఒక్కొక్క మొక్కను పెంచితే మన పల్లెలు ఎడారులు కావు. మనందరి భవిష్యత్తూ అలా మెరుగుపడుతుంది. అందువల్ల మనందరం కృషి చేసి మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి.





# జోకులు

## నిజం నోటే!!



రవి: అమ్మా చూడు, నాకు రోడ్డు మీద పది రూపాయల నోటు దొరికింది!

తల్లి: ఇది నిజంగా దొరికిన నోటేనా, లేకపోతే అబద్ధం చెబుతున్నావా?

రవి: నిజంగా దొరికిందేనమ్మా! కావాలంటే చూడు, ఆ నోటు పడేసుకున్న ముసలాయన ఇంకా దీనికోసం వెతుకుతూనే ఉన్నాడు!

తల్లి: ఆ!!

## జాలి చీమలు

దారివెంట రెండు చీమలు వెళ్తున్నాయి. వాటికి ఎదురుగా ఒక ఏనుగు వస్తున్నది.

# పొడుపు కథలు

*సేకరణ: గీతిక, అయిదవ తరగతి, టింబక్టు బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

1. రంగడు, పింగడు, ఎంత తొక్కినాకానీ అణగడు. ఎవడువాడు?

2. బావిలో నిమ్మకాయ తేలాడేను. ఏంటది?

3. పిఠాపురం చిన్నవాడ
పిట్టలు వేటాడేవాడ
బతికిన పిట్టను కొట్టవద్దు
చచ్చిన పిట్టను తేనూవద్దు
కూరకు ఏం తేకుండా నువు
ఇంటికి రానూ వద్దు
డబ్బాలో జింతాత జింతాత జింతాత
ఏమ్ చేస్తావో నువ్వు
ఏం తెస్తావో నువ్వు

జవాబులు:

ఒకటవ ప్రశ్నకు జవాబు: నీళ్లు
రెండవ ప్రశ్నకు జవాబు: వెన్న
మూడవ ప్రశ్నకు జవాబు : గుడ్డు





# స్వార్ధం

*వంకాయలు ఎక్కడైనా మనిషి కోరిన కోరికనల్లా తీరుస్తాయా? కొన్ని కొన్ని వంకాయలు తీరుస్తాయట.*

*ఈ జానపద కథని మేం పిల్లలదగ్గర చాలాసార్లు విన్నాం. అంత బాగాలేదని చాలాసార్లు తిరస్కరించాం కూడా. అయినా అంతాన్ని మార్చి, వేస్తే ఒక పని అయిపోతుందనిపించింది చివరికి. అందుకని దానికి ఈ రూపాన్ని తెప్పించాం. ఈ కథ మిమ్మల్నీ అలరిస్తుందని మా ఆశ.*

*రచన: జానకిబాయి,ఆరవ తరగతి, టింబక్టు బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

ఒక ఊరిలో ఒక అవ్వ ఉండేది. ఆ అవ్వకు ఓసారి వడలు తినబుద్ధి అయ్యింది. ఆ అవ్వ ఒక రూపాయి ఇచ్చి నూనె, పిండి తీసుకొని ఇంటికెళ్ళి వడలలోకని ఒక వంకాయని కూడా తీసుకొని కొయ్యబోయింది.

అప్పుడా వంకాయ అవ్వతో, "అవ్వా! నన్ను కొయ్యవద్దు. నేను నువ్వు ఏది కోరుకుంటే అది ఇవ్వగలను, ఐదుసార్ల వరకూ" అని అంది. అప్పుడు ఆ అవ్వ "నాకు బంగారు గాజులూ, వెండీ కావాల"ని కోరుకుంది. తర్వాత "నేను అందమైన కుమారిలాగా మారాలనుకుంది. వంకాయ అవ్వ అడిగినవన్నీ ఇచ్చింది. "అబ్బా ఎంత హాయిగా ఉందో. ఇప్పుడు నేను గుడికి వెళ్లాల"నుకుంది ఆ

అమ్మాయి. తనతో పాటుగా ఆ వంకాయనీ తీసుకొని పోయింది. గుడి నుండి తిరిగొస్తుండగా, "అమ్మా! నీకు ఇంకా ఏమి కావాలో అడుగు, నేను ఇంకో రెండు పనులవరకూ చేయగలను" అని అన్నది వంకాయ. ఆ పాప "నాకు మంచి మొగుడు కావాల"ని అడిగింది. వంకాయ వెంటనే మంచి అబ్బాయినీ ఇచ్చింది. అప్పుడు వాళ్లిద్దరూ పెళ్ళి చేసుకొని ఇంటికి వెళ్లారు. అప్పుడు ఆ పాప ఆ వంకాయని- "నాకు పెద్ద భవనం ఇచ్చేయ్. ఇంకేమీ అడుగను" అంది. ఆ వంకాయ "సరే నీకు భవనం కావాలి అంతే కదా! సరే తీసుకోమ"ని ఒక పెద్ద భవనం ఇచ్చేసింది. ఇక ఆరోజంతా ఆ పాప, ఆమె భర్త, వంకాయ కలసి చాలా సంతోషంగా వున్నారు.

మరుసటి రోజున మొగుడికి వంకాయకూర తినబుద్ధి అయింది. తనకు ఆ వంకాయను కోసి వండి పెట్టమన్నాడా మొగుడు. భార్య వంకాయను తరగ బోయింది. వంకాయ కళ్ల నీళ్లు పెట్టుకుంది. తనను కోసెయ్యవద్దని ప్రాధేయపడింది. "నీకు అంత మేలు చేసాను కదా" అన్నది. అప్పుడా భార్య నవ్వి అన్నది, "వంకాయలు ఏమి చేసినా వంకాయలే, మనుషులు ఏమి చేసినా మనుషులే. ఎవరి రాతలు వారివే. ఎవరి బతుకులు వారివే. లేకపోతే వంకాయలు మనుషుల స్నేహాన్ని ఆశించటమేంటి?" అని పుటుక్కున వంకాయను తరిగేసింది- దానితో ఇంకేమి పని?





నిద్దుర నిద్దుర నీలమ్మా!
జో! జో! జో! జో! దూడమ్మా!
హాయీ! హాయీ! హాయమ్మా!

కొకురోకో అంటే ఏమయ్యా?
మేల్కో మేల్కో మేలయ్యా!
గణ గణ గణ గణ గంటయ్యా
పరుగో! పరుగో! బడికయ్యా!

# కావ్ కావ్

*గానం: పోతిరెడ్డి, నాలుగవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

*డప్పు: పోతిరెడ్డి, ఏడవ తరగతి.*



కావ్ కావ్ అంటే ఏమమ్మా?
ఆకలి! ఆకలి! అన్నమ్మా!
అన్నం ఇదిగో, కాకమ్మా!
కడుపు నిండెను కన్నమ్మా!

మ్యావ్ మ్యావ్ అంటే ఏమమ్మా?
దప్పి! దప్పి! తల్లెమ్మా!
పాలు ఇవిగో పిల్లెమ్మా!
కడుపు నిండెను కామమ్మా!

భౌ భౌ అంటే ఏమయ్యా?
పారా హుషారు పాపయ్యా!
ఎక్కడ దొంగలు కుక్కయ్యా?
దౌడో! దౌడూ! తరుమయ్యా!

అంబా అంటే ఏమమ్మా?





# గాఢనిద్ర

*రిప్ వాన్ వింకిల్ పేరుతో ప్రసిద్ధమైన ఆంగ్లకథ విభిన్న ప్రదేశాలు తిరుగుతూ వేరువేరు రూపాలను సంతరించుకున్నది. కాశ్మీర్ జానపద కథగా దీన్ని చంద్రశేఖర్ గుర్తుచేసుకుంటున్నాడు.*

*సేకరణ : M.చంద్ర శేఖర్, ఎనిమిదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

పూర్వం జమ్మూ కాశ్మీర్ లో బ్రెనీ అనే గ్రామం ఉండేది. ఆ గ్రామంలో ఇద్దరు భార్యా - భర్తలుండేవారు. వారికి ఒక కూతురు ఉండేది. భర్త చాలా సోమరిపోతు. ఒక నాడు అతని భార్య అతన్ని బాగా తిట్టింది. అందుకు సణుక్కుంటూ వాడు తన వేటకుక్కనూ, తన పాత తుపాకీని తీసుకొని వేటకు వెళ్ళిపోయాడు. అక్కడ ఉదయం నుండి సాయత్రందాకా వేటకోసం వెదికాడు. కానీ వాడికేం దొరకలేదు. సాయంత్రం అయ్యేసరికి వాడికి ఎక్కడలేని అలసట వచ్చింది.

అలవాటులేని ప్రాణం కదా, ఊరికే పచ్చని గడ్డిపైన పడుకున్నాడు అక్కడే. ఒక గంట అయ్యాక లేచి ఊరివైపు నడక సాగించాడు. ఇప్పుడిక సోమరివాడికి దాహం అవ్వటం మొదలుపెట్టింది. శరీరం, మనస్సు సారాయి కావాలని గోలపెడుతున్నాయి.

వాడు అలా పోతూఉండగా వెనుక నుండి ఒక ముసలివాడు నెత్తిమీద

ఒక డబ్బానిండా ద్రాక్ష సారాయి తీసుకుని వస్తున్నాడు. సోమరిపోతు ఆలోచనల్ని చదివినట్లే, వాడు అతన్ని కేకవేసి పిలిచాడు. వేటగాడు ఆశగా ముసలివాని దగ్గరకి వచ్చాడు. ముసలివాడు ఆ డబ్బాను అతని భుజంపై పెట్టి అతన్ని లోయలోనికి పిలుచుకుని పోయాడు. వీడూ మారుమాట్లాడకుండా ముసలివాడిని అనుసరించాడు.

అక్కడ కొంతమంది ఏదో ఒక ఆట ఆడుతూ ఉన్నారు. వీరిని చూడగానే వారంతా ఆ ఆటను ఆపి వాళ్ల చుట్టూ మూగారు. ఆ ముసలివాడు, "ఓయీ! వారికి ఆ డబ్బాలోని ద్రాక్షరసం పోయి" అని అన్నాడు. వాడు ఒక్కొక్కరికి ఒక్కొక్క గ్లాసులో ఆ ద్రవాన్ని పోసి ఇచ్చాడు. వాళ్లు తొందర తొందరగా దాన్ని తాగి, తిరిగి ఆట మొదలు పెట్టారు.

వేటగాడు ఇక ఆగలేకపోయాడు. తానుకూడా ఆ ద్రాక్షరసం తాగిచూశాడు. పులిసిపోయి, సారాయి కంపు కొడుతున్నప్పటికీ అది అతనికి చాలా బాగుందనిపించింది. అతడు ఆ డబ్బాలోని ద్రాక్షరసాన్నంతా తాగేసి, అక్కడే పడుకున్నాడు. ఆ తరువాత ఏమైందో అతనికే తెలీదు.

తిరిగి లేచి చూసుకునే సరికి, అతనికి చాలా నీరసంగా అనిపించింది. మోకాళ్ళు సహకరించటంలేదు. అతని తుపాకీ తుప్పుపట్టి అతని ప్రక్కనే పడి ఉన్నది. వాడు ఆశ్చర్యపోతూ, ఆ తుప్పుపట్టిన తుపాకీనే తీసుకుని తన కుక్క కోసం చుట్టూ గాలించాడు. కుక్క జాడలేదు.





# హెల్లో హెల్లో

*గానం: వరలక్ష్మి, మూడవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

*డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*



హెల్లో హెల్లో  ఎవరండీ?
...
లిల్లీగారా తమరండీ?
...
మల్లికనండీ మాట్లాడేది
వందనమండీ వందనము
...
షికారుకైతే వస్తారా?
సినిమాకైతే రానంటారా?
...
సరే! సరే! మరి ఉంటాను
సాయంకాలం వస్తాను!

# ఒకే జాతి

గానం: సమర, మూడవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.

డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.



కుక్కా - నక్కా
ఒక్కే జాతి!

పిల్లీ - పులీ
ఒక్కే జాతి!

గుర్రం - గాడిద
ఒక్కే జాతి!

మేకా - జింకా
ఒక్కే జాతి!

భూగోళంపై మానవులంతా
ఒక్కే జాతి! ఒక్కే జాతి!





తర్వాత ఊరిలో నడుచుకుంటూ పోతూ ఉంటే కుక్కలు మొరుగుతున్నాయి. పిల్లలు అతనిని చూచి, "ఏయ్ గడ్డం! ఏయ్ గడ్డం!" అని వెక్కిరిస్తున్నారు. అప్పుడు అతను తన గడ్డాన్ని చూసుకున్నాడు. అది చాలా పొడవుగా పెరిగిఉన్నది.

తర్వాత అతను వాళ్ల ఇంటికి వెళ్లి చూశాడు. తమవాళ్ళు ఎవరూ కనబడలేదు. అతను ప్రక్క ఇంటికి వెళ్లి చూశాడు. ఆశ్చర్యం! వాళ్ళూ మారిపోయి ఉన్నారు. "మీ ప్రక్క ఇంట్లో ఒక ఆమె, ఒకపాప ఉండాలి, వాళ్లు ఎక్కడికి వెళ్లారు?" అని అడిగాడు. అప్పుడు ఆ ఇంట్లో ఉన్న ఆమె ఒక చెట్టు కిందవున్న ఒక యువతిని అతనికి చూపించి లోపలికి వెళ్ళిపోయింది. ఆ యువతిని చూస్తే సోమరిపోతుకు తన భార్య గుర్తుకు వచ్చింది. 'కానీ ఆమె ఇంత చిన్నగా, సన్నగా ఎలా అయింది?.'

సోమరికి తల తిరిగినట్లుగా అయ్యింది. తన మెదడు చెడిపోయిందని అతడు అనుకున్నాడు. మెల్లగా ఆమె దగ్గరకు వెళ్లి " నీవెవరమ్మా? నీ పేరేమిటి? మీ తల్లిదండ్రులెవరు?" అని అడిగాడు. అప్పుడు ఆ పాప "20 సంవత్సరాలకు ముందు వేటకోసం అని అడవికి తుపాకీని, కుక్కని తీసుకుని అడవికి వెళ్లాడు మా నాన్న. ఇక తిరిగి రాలేదు. ఏమైనాడో తెలీదు. కానీ కుక్క మాత్రం తిరిగొచ్చింది" అని తెలిపింది.

అప్పటికిగానీ సోమరికి పరిస్థితి అర్థం కాలేదు. తాను సారాయి త్రాగిన తరువాత దాదాపు ఇరవై సంవత్సరాలపాటు పడిపోయి ఉన్నాడు! తన మత్తు వదిలేసరికి లోకం అంతా మారిపోయింది! తన భార్యా బిడ్డలు

తనను గానక ఎన్ని కటకటల పాలైనారో పరమాత్మునికే ఎరుక!

"అమ్మా! నేను మీ నాన్నను" అని ఏడుస్తూ చెప్పాడు అతను. జాగ్రత్తగా పరిశీలించి తన తండ్రి పోలికల్ని గుర్తుపట్టిన ఆ అమ్మాయి, అతన్ని సమీపించి గట్టిగా ఏడ్చింది. ఆమెద్వారా సోమరికి తన భార్య చనిపోయి చాలా సంవత్సరాలే అయిందని తెలిసింది. తన త్రాగుడు కారణంగా తనకు వాస్తవలోకపు స్పృహే లేకుండా పోయిందన్నమాట! బయట ఏం జరుగుతున్నదో కూడా తెలీకుండా తన జీవితంలోని విలువైన ఇరవై సంవత్సరాల సమయం వ్యర్థమైంది! ఇప్పుడిక తను ఏమి చేయగలడు? ముసలివాడై, శక్తియుక్తులు క్షీణించి, తోటివారెవరూ లేని ఈ ప్రపంచంలో ఇకపై తాను ఏకాకిలా ఒంటరిగా జీవించాలి!

ఆ తరువాత అతను తన సోమరితనాన్ని వదలిపెట్టాడు. త్రాగుడు మానివేశాడు. శ్రమిస్తూ, బాధ్యతగా జీవించాడు.





చెవిలో వేస్తావా?
అత్తామామకు అల్లుడొచ్చే
వార్త చెప్తావా?
|పోస్టుకార్డూ|

పోస్టుకార్డూ పోస్టుకార్డూ
పోయిరామ్మా!
పోయిరామ్మా!
పోయిరామ్మా!

# పోస్టు కార్డు

*గానం: రాశి, శిరీష, నాలుగవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా*

*డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*



పోస్టుకార్డూ పోస్టుకార్డూ
పొయ్యొస్తావా?

పల్లె నుండి ఢిల్లీకి
పారిపోతావా?
ఢిల్లీ నుండి పల్లెటూరికి
తిరిగొస్తావా?
|పోస్టుకార్డూ|

పొట్టి బావకు చిట్టి మరదలి
ఫొటో ఇస్తావా?
మామ బిడ్డకు నా మంచి
మాట చెప్తావా?
|పోస్టుకార్డూ|

చిన్ని చెల్లికి అన్నమాట





# పైన్ చెట్ల అమరత్వం

*పైన్ వృక్షాలు, సెడార్ వృక్షాలు ఆకుల్ని పూర్తిగా రాల్చే చెట్లు కావు. చల్లని ప్రాంతాల్లో అన్ని చెట్లూ ఆకులు రాలిస్తే, ఇవి మాత్రం పచ్చ పచ్చగా అలాగే నిలచి ఉంటాయి. ఇంగ్లీషు జానపదంలో దీనికి సంబంధించి ఒక కథ ఉన్నది. దీన్ని ఈమధ్యే దిహిందూ పత్రికకోసం గాయత్రి కృష్ణన్ గుర్తుచేసుకున్నది. ఆవిడకు ధన్యవాదాలతో, మీకోసం ఈ అనువాద రచన.*

*ఇంగ్లీషు మూలం : గాయత్రి కృష్ణన్, యంగ్ వరల్డ్, ది హిందూ, 9-12-2008.*

*తెలుగుసేత: నారాయణ.*

పైన్ వృక్షాలూ, సెడార్ వృక్షాలూ, ఫర్ చెట్లూ మన మామిడి చెట్ల మాదిరి ఎప్పుడూ పచ్చగా ఉంటాయని అనుకుంటారు అందరూ. అయితే చాలాచాలా సంవత్సరాల క్రితం అవి అలా ఉండేవి కావు. మిగిలిన చెట్లమాదిరే అవికూడా శిశిర ఋతువు రాగానే ఆకుల్ని పూర్తిగా రాల్చేసి బోడిబోడిగా తయారయ్యేవి. ఆ కాలపు కథన్న మాట ఇది.


ఆ రోజుల్లో తోఫాలర్ అనే పట్టణం నుండి ఒక వేటగాడు అడవికి వెళ్ళాడు, వేటాడటం కోసం.

అట్లా వేటాడుతూ వేటాడుతూ అడవిలో చాలా లోపలికి వెళ్లిపోయాడు అతను. పోతూపోతూ ఉంటే అతనికి ఒక పెద్ద ఊబి అడ్డం వచ్చింది.

అతను కష్టపడి దాన్ని దాటుకొని ఇంకా ముందుకు పోతే ఒక చదునైన ప్రదేశం ఎదురైంది. అక్కడ కనిపించిన దృశ్యం అతన్ని ఆశ్చర్యచకితుణ్ని చేసింది. ఏడు కుందేళ్లు, పైన ఎక్కి కూర్చునేందుకు వీలుగా జీను వేసుకొని అక్కడ వరసగా నిలబడి ఉన్నాయి!

వేటగాడు చూస్తుండగానే ఏడుగురు మరుగుజ్జులు - ఒక్కొక్కరూ ఒక్కొక్క కుందేలంత ఉంటారేమో - వాళ్లు భూమినుండి ఏడు కన్నాల ద్వారా బయటకొచ్చి కుందేళ్ల వైపుకు నడవటం మొదలెట్టారు. వాళ్లంతా తోఫాలర్ మనిషిని చూడగానే ఆగి, అన్నారు " జీవ జలం త్రాగటం వల్ల మేం అమరులం అయ్యాం. మరి నువ్వెవరు? " అని.

"నేనొక వేటగాడిని " అన్నాడు తోఫాలర్ మనిషి.



"మా రాజ్యంపైకి ఎలా వచ్చిందో ఏమో, ఒక భయంకర మృగం వచ్చి పడింది. మా అంతట మేము ఎన్నటికీ మరణించం. కానీ ఆ జంతువు ఈ మధ్యనే మాలో ఒకడిని చంపేసింది. నువ్వు చూడబోతే బలశాలి మాదిరి ఉన్నావు. కాస్త దాన్ని చంపి పుణ్యం కట్టుకోరాదూ? " అన్నారు మరగుజ్జ మనుషులు.

"సరే" అని వేటగాడు తన ధనస్సూ , బాణమూ చేతబూని ముందుకు






# ఇంగిలీషు భాష

*గానం: మూర్తి, నాలుగవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

*డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*




ఇంగిలీషు భాష - ఎంతో తమాషా
సాల్టంటే ఉప్పు - ఫాల్టంటే తప్పు
|ఇంగిలీషు|

క్రో అంటే కాకి - కాక్ అంటే పుంజు
|ఇంగిలీషు|

షో అంటే చూపు - షూ అంటే చెప్పు
|ఇంగిలీషు|

నాట్ అంటే కాదు - వాట్ అంటే ఏమి
|ఇంగిలీషు|

గుడ్డంటే గుడ్డు కాదు - బెడ్డంటే బెడ్డ కాదు
|ఇంగిలీషు|

# చిలక గిలక

*గానం: రియాజ్, రెండవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*
*డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*



చిలకా చిలకా ఇదిగో గిలక
గిలకా వద్దు పలక ఇవ్వు
చిలకా చిలకా ఇదిగో పలక
పలకా వద్దు నులక ఇవ్వు
చిలకా చిలకా ఇదిగో నులక
నులకా వద్దు మొలక ఇవ్వు
చిలకా చిలకా ఇదిగో మొలక
మొలకా వద్ద పిలక ఇవ్వు
చిలకా చిలకా ఇదిగో పిలక
పిలకా వద్దు ఎలక ఇవ్వు
చిలకా చిలకా ఇదిగో ఎలక
ఎలకా వద్దు చిలక ఇవ్వు





సాగాడు ఆ క్రూరమృగం కోసం వెదుకుతూ. కానీ ఎంత వెదికినా అలాంటిదేమీ తారసపడలేదు. నేలమీద కుందేళ్ల కాలి జాడలూ, ఒక అడవి దుప్పి కాలి జాడలూ ఉన్నాయంతే. ఎంతవెదికినా అతనికి ఆ బయంకర మృగం కనబడలేదుగానీ, ఒక చోట అడవి దుప్పే ఎదురైంది. వెంటనే అతను దాన్ని చంపి, చర్మం ఒలిచి పట్టుకొని , ఇంకా వెదకటం కొనసాగించాడు. రాత్రయింది కానీ భయంకర మృగం జాడలేదు! చివరికి అతను నిరాశగా వెనుదిరిగి, మళ్ళీ ఏడుగురు మరగుజ్జుల్ని కలుసుకున్నాడు.

"నన్ను క్షమించాలి. ఎంత వెదికినా మీరన్న భయంకర జంతువు నాకు కనబడలేదు. " అన్నాడతను. వాళ్లతో బాధగా.

కానీ అతని భుజంమీది దుప్పి చర్మాన్ని చూడగానే వాళ్లు సంతోషంతో ఎగిరి గంతులేశారు - " అదే, అదే. ఆ చర్మపు జంతువు గురించే మేం చెప్పింది!" అని. వాళ్ల పెద్ద వేటగాడి దగ్గరికి వచ్చి ప్రత్యేకంగా అభినందించాడు. "నువ్వు మమ్మల్ని కాపాడావు. కరుణతో నువ్వుచేసిన ఈ పనికి మేం ప్రత్యుపకారం చేయకుండా ఉండం. మీరు మీ రాజ్యానికి వెళ్లి, మాకోసం ఎదురుచూడండి. మేం మీకోసం జీవజలం తెస్తాం. అది త్రాగి మీరూ, మీరాజ్యపు ప్రజలు కూడా మామాదిరే అమరులు కాగలరు" అని చెప్పాడు.

వేటగాడు తన ఊరికి తిరిగివచ్చాడు. ఊబి దాటిన తర్వాత అడవిలో తాను చూసిన వింత మరుగుజ్జులను గురించీ, వాళ్ళు చెప్పిన జీవజలం

గురించీ ఊళ్లో అందరికీ చెప్పాడు.

తోఫాలర్ ప్రజలు మరగుజ్జు వాళ్లు వస్తారేమో అని చాలా నెలలపాటు ఎదురుచూశారు. కానీ వాళ్లెవరూ రాలేదు! క్రమంగా అందరూ వాళ్ల గురించి మరచిపోయారు.

ఒక రోజున తోఫాలర్ నుండి కొందరు ఆడవాళ్లు కట్టెపుల్లలు ఏరుకురావడానికని అడవికి వెళ్ళారు. అకస్మాత్తుగా వాళ్లకో అధ్భుత దృశ్యం కనబడింది. కుందేళ్లు ఏడు- దుముక్కుంటూ,గెంతుకుంటూ వాళ్లవైపే వస్తున్నాయి! ఒక్కోదానిమీద ఒక్కో మరగుజ్జు కూర్చొని ఉన్నాడు! ఒక్కొక్కని చేతిలోనూ ఒక్కొక్క కూజా ఉన్నది!

ఆ దృశ్యం చూసిన స్త్రీలందరూ ఒక్క సారిగా పగలబడి నవ్వారు.

ఆ అవమానానికి ఏడుగురు అమరులూ చిన్నబుచ్చుకున్నారు. కూజాల్లో తాము తెస్తున్న జీవజలాన్ని అక్కడే ఒంపేసి వెనుదిరిగారు. గెంతుకుంటూ తమకు వీలయినంత వేగంగా వెళ్ళిపోయారు.

తోఫాలర్ ప్రజలకు జీవజలం అందకుండా పోయింది. వాళ్లంతా అమరులయ్యే అవకాశం చేజారిపోయింది. అయితే ఆ నీరు అందిన సెడార్ , ఫర్, పైన్ చెట్లు మాత్రం అమరత్వాన్ని సంతరించుకొని, ఎప్పటికీ ఎండకుండా అలరారుతున్నాయి నేటికీ!





|సీతాకోకచిలకల్లో|

సిరివెన్నెల్లో చిందులేద్దామా
వెన్నెల్లో సగమౌదామా?

|చిన్ని చిన్ని పిల్లలం|

# చిన్ని చిన్ని పిల్లలం

*గానం: ఆమని, యం సుధ, టింబక్టు బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా*



చిన్ని చిన్ని పిల్లలం
మల్లెపూల మొగ్గలం
మల్లెపూల మొగ్గలం
రంగు రంగు మొగ్గలం

ప్రకృతి అందాలు చూద్దామా
పరవశించి గంతులేద్దామా
|ప్రకృతి అందాలు చూద్దామా|

|చిన్ని చిన్ని పిల్లలం|

స్వాతి చినుకుల్లో
మనమూ ఒక చినుకౌదామా
|స్వాతి చినుకుల్లో|

సీతాకోకచిలకల్లో
మనం ఒక చిలకౌదామా





# బూస్టుపొడి తెచ్చిన తంటా

*నేటి మన న్యాయ వ్యవస్థలో యుక్తికి అంత ప్రాధాన్యత కనిపించదు. కానీ రాజుగారు న్యాయం చెప్పే కథల్లో మాత్రం ఒక సరళత్వం ఉంటుంది: యుక్తికి ప్రాధాన్యత ఉంటుంది. కుందేలు, నక్క ఒకసారి బూస్టుపొడి గురించి పోట్లాడుకున్నాయి. ఆ తగవును ఏనుగురాజుగారు తన తెలివితో ఎలా పరిష్కరించారో చదవండి.*

*రచన: (సత్య), నారాయణ, కొత్తపల్లి బృందం.*

ఒక అడవిలో ఒక కుందేలు ఉండేది. ఒకసారి అది పాలు కలుపుకోబోతుంటే బూస్టు పొడి అయిపోయిందని గుర్తుకొచ్చింది. మరేం చేయాలి? అందుకని అది ప్రక్కింటి నక్కమ్మ దగ్గరికి వెళ్ళి " ఒక చెంచాడు బూస్టు పొడి ఇవ్వవా, నీకు మళ్ళీ తెచ్చి ఇస్తాను" అని అడిగింది.



నక్కమ్మ అంత మంచిదేమీ కాదు. మామూలుగా అయితే ఇవ్వదు కదా! అదన్నది, "సరే అయితే- నీకో చెంచాడు ఇస్తాను, కానీ నువ్వు నాకు తిరిగి ఇచ్చేటప్పుడు రెండు చెంచాలు బూస్టు పొడి ఇవ్వాలి మరి. అలా అయితేనే నేను ఇచ్చేది"

అన్నది. కుందేలు "సరే" అని చెప్పి బూస్టు పొడి తెచ్చుకున్నది.

తరువాతిరోజున కుందేలు రెండు చెంచాలు బూస్టు పొడిని తీసుకెళ్ళి నక్కమ్మకు ఇవ్వబోయింది. కానీ నక్కమ్మ ఆశపోతు కదా, అది తీసుకోలేదు. అన్నది, "నువ్వు నాకు ఇవ్వాల్సింది మూడు చెంచాల పొడి కదా, మరి రెండే ఇస్తున్నావేం? " అని!

ఆ మాటలు విన్న కుందేలు నిర్ఘాంతపోయింది. పాపం దాని దగ్గర ఎక్కువ బూస్టు లేదు. అందుకని అదన్నది "కాదు. మన ఒప్పందం ప్రకారం నేను ఇవ్వాల్సింది రెండు చెంచాల పొడే. మూడెందుకు ఇవ్వాలి?" అన్నది.

" కాదు, నేను ఆ రోజునే చెప్పాను. మూడు చెంచాల పొడి తిరిగి ఇవ్వాలని! ఇప్పుడు నన్ను మోసం చెయ్యకు" అని గొడవ చేసింది జిత్తుల మారి నక్క. గొడవ పెద్దదైంది. చివరికి ఇద్దరూ న్యాయం కోసం ఏనుగు రాజు గారి దగ్గరకు వెళ్ళారు. ఏనుగు రాజుగారు ఆ రోజున హడావిడిగా ఉన్నారు. వీళ్ళ గొడవ తేలేట్లు లేదు. రేపు "రండి" అని చెప్పారు. వాళ్ళు వెళ్తుండగా కుందేలును వెనక్కి పిలిచి చెవిలో ఏదో చెప్పారు గుసగుసగా ఏనుగుగారు.

మర్నాటి రోజున ఉదయమే కుందేలూ, నక్కా రెండూ రాజు గారి ముందుకొచ్చి నిలబడ్డాయి. " సమస్య ఏంటి కుందేలూ" అని అడిగారు రాజుగారు." ఏమీ లేదు ప్రభూ! ఈ నక్క మా పొరుగింట్లో






# ఏమి ఏమి ఆటమ్మా

*గానం: ఆమని, మూడవ తరగతి, టింబక్టు బడి, అనంతపురం జిల్లా.*

ఏమి ఏమి ఆటమ్మా
క్రికెట్ క్రికెట్ ఆటమ్మా
సచిన్ వచ్చె చారే కొట్టె
సౌరభ్ వచ్చె సిక్సర్ కొట్టె
అజహర్ వచ్చె ఔట్ ఆయే
కరెంటు పోయె ఖతమాయె.



# ఎవరమ్మా బండిలో

*గానం: గీతిక, అయిదవ తరగతి, టింబక్టు బడి, అనంతపురం జిల్లా.*



ఎవరమ్మా బండిలో
రోజాపువ్వు తలలో
టిక్కు టిక్కుమంటూ
ఎక్కడికమ్మా వెళ్తున్నావ్?
టింబక్టు వెళ్తున్నా
ఎందుకోసం వెళ్తున్నా
ఆటలకోసం వెళ్తున్నా
పాటలకోసం వెళ్తున్నా
చదువుకోసం వెళ్తున్నా





ఉంటుంది. నేను తనకు మూడు చెంచాల బూస్టు పొడి ఇవ్వాలని గొడవ చేస్తున్నది. ఊరికే నేనెందుకు ఇవ్వాలి, మీరే చెప్పండి ప్రభూ " అన్నది కుందేలు.

"ఊరికే ఏమీ ఇవ్వనక్కరలేదు " అన్నారు రాజుగారు.

"కాదు ప్రభూ, కుందేలు నా దగ్గర ఒక చెంచా బూస్టు పొడి అప్పు తీసుకున్నది. ఇచ్చేటప్పుడు మూడు చెంచాల పొడి ఇస్తానన్నది. ఇప్పుడేమో మూడు ఇవ్వను, రెండే ఇస్తానంటున్నది " అన్నది నక్క .

" నేనెక్కడ అన్నాను? నేనసలు దీని దగ్గర ఏమీ తీసుకోలేదు. మహారాజా, దీనికి ఏమీ ఇవ్వనక్కర్లేదు " అన్నది కుందేలు. ఇప్పుడు నిర్ఘాంతపోవటం నక్క వంతైంది.

"ఏంటీ? నాదగ్గర ఏమీ తీసుకోలేదా?" అన్నది అది ఆశ్చర్యపోతూ.

" నేనెక్కడ తీసుకున్నాను? నేనేమీ తీసుకోలేదు. నేనేమీ నీకు ఇవ్వనక్కర్లేదు కూడా " అంది కుందేలు

"మీరే న్యాయం చెయ్యాలి రాజా. ఇది నా దగ్గర ఒక చెంచాడు బూస్టుపొడి అప్పు తీసుకున్నది. "నిజం!" అరిచింది నక్క.

"నాకేం తెలీదు ప్రభూ, నన్ను కాపాడండి" అన్నది కుందేలు. దీనంగా ముఖం పెట్టి.

" ఏయ్ కుందేలూ! నువ్వు నా దగ్గర ఒక చెంచాడు పొడి తీసుకోలేదూ? తిరిగి ఇచ్చేటప్పుడు రెండు చెంచాల బూస్టు పొడి ఇవ్వాలని నేనంటే" సరే" అని నువ్వనలేదూ? నిజం చెప్పు!" అని అరిచింది నక్క. ఒళ్లు తెలీని కోపంతో.

ఏనుగు రాజుగారు నవ్వారు. " ఇదే అసలు నిజం. దురాశ కొద్దీ నక్క రెండు చెంచాల బదులు మూడు చెంచాల పొడి కావాలని పోరు పెట్టింది. ఇప్పుడు నిజం బయటపడింది. కుందేలుది ఏ తప్పూ లేదు. మోసం చేయాలనుకున్నందుకుగాను నక్కకు నష్టం జరగాల్సిందే. కుందేలు నక్కకు ఏమీ ఇవ్వక్కర్లేదు." అని తీర్పు ఇచ్చారు.

సభలోని వారంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు.





# చిన్న చిన్న నారింజపండు

*గానం: నందన, రెండవ తరగతి, టింబక్టు బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*



చిన్న చిన్న నారింజపండు
పెద్ద పెద్ద నారింజపండు
ఒప్పులు కోసి
రసం పిండి
చక్కెర వేసి
గిరగిర తిప్పి
గుట గుట తాగితే
బలేతీపి, బలేతీపి
నీకు కావాలా
నీకు కావాలా
ఎవరికీ వద్దా
తాగేస్తున్నాను
తాగేశాను

చీకటిలో చిరుదివ్వెలం

చెరిగిపోనిదీ మా స్నేహం

|భారతదేశపు|





# ఎర్ర గులాబీ

*'ఫూల్ కీ చాహ్' అనే పేరుతో, సుభద్రా కుమారీ చౌహాన్ గారు హిందీలో ఒక కవిత రాశారు చాలా సంవత్సరాల క్రితం. దాన్ని దక్షిణ భారత హిందీ ప్రచార సభ వాళ్ళూ, మన రాష్ట్ర ప్రభుత్వంవారు కూడాను చాలా అచ్చు పుస్తకాల్లో చేర్చారు. అదే ఒరవడిలో మోహనయ్యగారు తెలుగులో రాసిన ఈ కథ, మీకోసం.*

*రచన: మోహనయ్య, ఉపాధ్యాయులు, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

పచ్చని మొక్కల మధ్య విరపూయటానికి సిద్ధంగా ఉన్న ఎర్ర గులాబి పిల్లగాలికి చిరునవ్వులు చిందిస్తూ అటూ ఇటూ ఊగుతున్నది. ఆ దృశ్యాన్ని తన బుల్లి కళ్ళతో చూసింది సత్య. ఆ ఎర్ర గులాబి తన కళ్ళకు జిలేబీలా కనిపించింది. " భలే భలే గులాబీ, ఎర్ర ఎర్రని గులాబీ నాతో స్నేహం చేస్తావా? ముద్దుగ నిన్ను చూసుకుంటా". అంది సత్య .

"ఆహా ! ఓహో! భలే భలే, నీతో నేస్తం కడతా ఓపాపా! నిన్ను మురిపిస్తాను, మైమరిపిస్తాను." అన్నది ఎర్ర గులాబి.

సాయంత్రం తన తోటలోకి ఎర్ర గులాబి మొక్కని తెచ్చిపెట్టుకొని, ప్రతి రోజూ హాయిగా ఆడుతూ, పాడుతూ సంతోషంగా నీళ్ళు పోస్తూ పెంచుతున్నది సత్య. ఎర్రగులాబీని చూస్తూ అమ్మచేతి గోరుముద్దలు

తింటూ హాయిగా గడపసాగింది ఆ పాప. మూన్నాళ్ళకు తన రేకులన్నింటినీ చూపిస్తూ పెద్దగా వికసించింది గులాబీ.



ఆ ఉదయం పాప గులాబీని కోయబోయింది ఆత్రంగా.. పువ్వును తాకిందో లేదో అంతలోనే "అమ్మా" అంటూ తన చేతిని వెనక్కు తీసేసుకుంది బాధగా. వేలిమొన చురుక్కుమన్నది. చూస్తే ఎర్రని గులాబీని పోలిన రక్తపు బొట్టు ఒకటి నేలరాలింది. దాన్ని చూసిన పాపాయి గాబరాపడిపోయింది.

అది చూసిన గులాబి, "అయ్యో నా నేస్తమా! నన్ను జాగ్రత్తగా కొయ్యాలమ్మా. ఓ బుల్లి పాపాయీ! నా రక్షణకోసం నేను కనపడని సిపాయిలలాంటి ముళ్ళను కలిగి ఉన్నాను. అవి లేకపోతే దొంగలు నన్ను సులభంగా తన్నుకుపోగలరు. అందుకని ఆత్మరక్షణ కోసం కొన్ని చిన్న ఏర్పాట్లు చేసుకొన్నాను" అని చెప్పింది గులాబి, పాపతో.

"అబ్బో! ఇలాంటి ఏర్పాటు కూడా చేసుకున్నావా! ఇంత చిన్న బుర్రలో ఎన్ని తెలివితేటలో. అందుకే నువ్వంటే నాకెంతో ఇష్టం. నిన్ను చూస్తుంటే నాకెంత ముచ్చటేస్తున్నదో! మన దేశ నాయకులు కూడా



కొత్తపల్లి జనవరి 2009

# భారతదేశపు బాలలం

*గానం: సంధ్య (నాలుగవ తరగతి), శ్రీ నాగవేణి (మూడవ తరగతి), యం సుధ (మూడవ తరగతి), టింబక్టు బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*



భారతదేశపు బాలలం
భావి తరాలకు వారసులం
ఆటా పాటా మాహక్కు
సమతాభావం మాదిక్కు
తరతరాలకూ యుగయుగాలకూ
తరగనిదీ మా ప్రగతి
|భారతదేశపు|

విద్యా, జ్ఞానం మాలక్ష్యం
ఆటా పాటా మా నైజం
సాధన విద్యే మా దైవం
సమభావానికి ప్రతిరూపం
|భారతదేశపు|

తెలుగు తల్లికీ వందనం
తెగిపోనిది మా అనుబంధం

బక్రీద్ పండుగ రోజున ముస్లిం సోదరులందరు కలిసి 'ఈద్ గా' అనే ప్రత్యేక ప్రార్థనా స్థలంలో ప్రార్థనలు జరుపుతారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు "ఈద్ ముబారక్" అంటూ పండుగ శుభాకాంక్షలను తెలుపుకుంటారు.

మీకందరికీ కూడా "ఈద్ ముబారక్".



కొత్తపల్లి జనవరి 2009

నీలా ఆలోచించి అప్రమత్తంగా ఉండిఉంటే ఏ తీవ్రవాదులు గానీ, మరే విధ్వంశకర శక్తులుగానీ అమాయక జనాలను బలిగొనే పరిస్థితి ఉండేదికాదు. కానీ అలా జరగలేదే! మన దేశానికి పెద్ద గాయమే తగిలింది. అలా జరగకుండా ఆపడానికి ప్రయత్నించి, ఆ ప్రయత్నంలో తమ ప్రాణాలనే పోగొట్టుకొన్న వీర జవానుల పాదాల దగ్గర నిన్ను ఉంచి వారికి మన జోహారులు అర్పిద్దామనుకున్నాను. అందుకే నిన్ను కోయబోయాను. నన్ను క్షమించు." అన్నది సత్య.

"అవునా! అలాంటి చోటుకు వెళ్ళడంకంటే నాకు ఇంకేం కావాలి? త్వరగా నన్ను కోసుకో పాపా! అక్కడికి వెళదాము" అన్నది ఎర్ర గులాబీ ఆత్రంగా.

# ఎవరిది స్వర్గం

*శ్రమలోని ఔన్నత్యాన్ని మల్లెపూలు, ఎద్దుల సాక్షిగా మనకు తెలియజెప్పే ఈ కథ మాకు చాలా నచ్చింది. దీన్ని చదివి, మీకెలా అనిపించిందో చెప్పండి.*

*రచన : బషీర్ ( ఉపాధ్యాయులు, ప్రకృతి బడి, చెన్నేకొత్త పల్లి, అనంతపురం జిల్లా.*

అనగనగా ఒక గ్రామం. ఆ గ్రామంలో ఒక పెద్ద మోతుబరి రైతు ఉండేవాడు. ఆయనకు చాలా పొలం ఉండేది. పెద్ద ఇల్లూ, ఆ ఇంటికి వెనుకనే పెద్ద పెరడూ ఉండేది. ఆ పెరట్లో రకరకాల పూలమొక్కలు ఉండేవి. పెరడుకు పక్కగా ఒక పశువుల పాకకూడా ఉండేది. ఆ పాకలో వాళ్లు ప్రతిరోజూ తమ ఎద్దులను కట్టేసేవారు.

పగలంతా ఆ ఎద్దుల్ని పనికి తీసుకెళ్ళి, సాయంత్రానికిగానీ వాటిని ఇంటికి తీసుకు వచ్చేవారుకాదు పనివాళ్ళు. అలా పగలంతా పొలంలో పని చేసీ చేసీ సాయత్రానికి బాగా అలసిపోయి వచ్చేవి ఆ ఎడ్లు రెండూ. ఇలా రోజులు గడవసాగాయి.

ఇంతలో వేసవి వచ్చింది. రైతు పెరట్లోని మల్లెచెట్టు విరగపూసింది. రోజూ సాయత్రం అవగానే దాని పూలన్నీ వికసించి, వాటి వాసన పెరడంతా వ్యాపించి, ఆ వాసన అలా పాకుతూ వెళ్ళి రైతు ఇంటినికూడా తాకేది. అప్పుడు రైతు భార్యా, అతని కూతురూ వచ్చి





పండుగ. అందుకే దీనిని 'త్యాగాల పండుగ' అనికూడా అంటారు. దీనికే మరో పేరు 'బక్రీద్'. దీనికి ఆ పేరు ఎలా వచ్చిందనటానికి ఒక కథ చెబుతారు. హజ్రత్ ఇబ్రహీం నిద్రిస్తున్న సమయంలో ఆయన కలలో అల్లా కనిపించి "నీ కుమారుని నాకు బలి ఇవ్వమ"ని కోరాడు. నిద్రనుండి మేలొన్న ఇబ్రహీం తన కుమారుడైన ఇస్మాయిల్ కు ఈ సంగతి తెలియజేశాడు. దైవ భక్తుడైన ఇస్మాయిల్ అందుకు 'సరే' నన్నాడు. ఇక బలి ఇవ్వబోయే ముందు దేవుడు అతని త్యాగనిరతికి సంతోషించి, ఆయన స్థానంలో ఒక గొర్రెను సృష్టించాడు. ఆనాడు ఇబ్రహీం దేవునికి గొర్రెను సమర్పించినందుకు గుర్తుగా ఈ పండుగను బక్రీద్ అని పిలవటం జరిగింది. (బక్రా అనగా గొర్రె)

బక్రీద్ రోజుకు ముందురోజున చనిపోయినటువంటివారి గోరీలవద్ద వారికి ఇష్టమైన దుస్తులు, ఆహార పదార్థాలు, వస్తువులను ఉంచుతారు. వారు స్వర్గంనుండి వచ్చి వాటిని భుజిస్తారని, స్వీకరిస్తారని, స్వీకరించి తమను ఆశీర్వదిస్తారని నమ్ముతారు. ఈ పండుగ సందర్భంగా ధనికులు పొట్టేలు మాంసాన్ని పేదలందరికీ 'కుర్బానీ' అనే పేరుతో పంచటం ఆనవాయితీ. మరీ ధనవంతులు బక్రీద్ సందర్భంగా ముస్లింలకు అతి పవిత్రమైన మక్కాను సందర్శిస్తారు. ఈ యాత్రనే హజ్ యాత్ర అని అంటారు. ఈ ఏడాది హజ్ యాత్రకు మనదేశంనుండి దాదాపు ఒక లక్షా ముప్ఫైరెండువేల మంది ముస్లిములు వెళ్ళారని అంచనా.

# బక్రీద్

*బక్రీద్ పండుగ ప్రాశస్త్యాన్ని వివరించే ఈ చిన్న వ్యాసాన్ని పండుగ సందర్భంగా రచించారు బషీర్. మనందరికోసం దాన్ని ఈనెల కొత్తపల్లిలో ప్రచురిస్తున్నాం.*

*రచన: బషీర్, ఉపాధ్యాయుడు, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

భారతదేశం సర్వమతాల సమ్మేళనం. ప్రతి మతానికి కులానికి ఏవో కొన్ని ఆచారాలు, పద్దతులు, వ్యవహార శైలులు వుంటాయి. అందులో భాగంగా ప్రజలు ఆయా సంప్రదాయ వ్యవహారాలను పాటిస్తూ ఆనందిస్తూవుంటారు. అలా ఇస్లాం మతస్తులు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనవి రెండు. అవి 1. ఈదుల్ ఫితర్ , 2. ఈదుల్ జుహా.

ఈదుల్ ఫితర్ ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ. దీని అర్థం ఉపవాస దీక్ష తరువాత జరుపుకునే సంబరం అని. ఈ పండుగను ముస్లిం క్యాలండర్ ప్రకారం తొమ్మిదవ నెలలో జరుపుకుంటారు. ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలను ప్రారంభించి, మాసంపాటు వాటిని అమలు పరచి, దైవ ప్రార్థనలు చేస్తారు.

ఈదుల్ ఫితర్ తరువాత రెండునెలలకు ఈదుల్ జుహా వస్తుంది. ఈదుల్ జుహా మనిషి యొక్క త్యాగ నిరతిని గురించి తెలియజేసే





ఆ పూలన్నింటినీ కోసుకొనే వాళ్ళు. ఆ పూలతో ఒక చిన్న బుట్ట నిండిపోయేది. ఆ పూలన్నింటినీ వాళ్ళు మాలలుగా కుట్టి, వారి జడలలో ముడుచుకొనేవారు. దేవాలయానికి పూజకుకూడా తీసుకెళ్ళేవారు. ఇంకా మిగిలిన పూలను వారి ఇంటి గుమ్మానికి వేలాడదీసేవారు. అందంగా.



తన పూలు అన్ని రకాలుగా ఉపయోగపడుతుండటం చూసిన ఆ మల్లె పొదకు ఎక్కడలేని ఆనందం కలిగింది. ఆ ఆనందం కాస్తా మూన్నాళ్లకు గర్వంగా మారింది.

"నా పూవులు మగువలకు అందాన్నిస్తాయి. దేవుని పూజకూ పనికి వస్తాయి. అలంకరణకూ ఉపయోగడతాయి. పైగా సువాసనను ఇస్తాయి. నా వలన ఎన్ని ఉపయోగాలో!" అని ఆ మల్లె చెట్టు తెగ సంబర పడిపోయేది. కానీ అక్కడితో ఆగిందా? ఆగలేదు! రోజూ పొలం పని చేసి అలసిపోయి తిరిగొచ్చే పశువులను చూసి, వాటి జీవితాన్నితన జీవితంతో పోల్చి చూడటం మొదలెట్టింది.

"అయ్యో! ఆ పేడ కంపు! వెధవ జీవితాలు చూడు. ఏ జన్మలో ఏం

పాపం చేసుకున్నాయో! రోజూ పని చేసి చావాలి. ఏనాడూ సుఖమెరుగని బతుకులు! ఏం జన్మో ఏమో, వాటిది" అని వాటినీ, వాటి జన్మనీ, వాటి పరిసరాలనూ, వాటి పనినీ పదేపదే చిన్నచూపుచూస్తూ, ఏదో అవ్యక్తానందాన్ని పొందసాగింది అది.

కొన్నాళ్ళకు దాని ఆలోచనలు మాటల రూపం దాల్చాయి. ఒకనాటి సాయంత్రం మల్లెచెట్టు ఎద్దులతో ఇలా అన్నది. "ఓ మొద్దన్నలారా! ఎద్దన్నలారా! నేను, అందమైన మల్లె తీగను మాట్లాడుతున్నాను. మీరేనాడైనా సుఖంగా ఉన్నారా? అసలు సుఖమంటే ఏమిటో మీకు తెలుసునా?" అని అడిగింది వెటకారంగా.

ఆ వృషభరాజులు ఏమీ జవాబివ్వలేదు. మల్లెతీగకు వాటి మౌనం మరింత కుతూహలాన్ని కలిగించింది. అది ఇంకొన్ని ప్రశ్నలను సంధించింది. "మీరెప్పుడైనా గుడికెళ్ళారా? పూజలు చేశారా? గుడిలో దేవుణ్ణి తాకారా? ఆయన మెడలో ఊయలలు ఊగగలిగారా? అలాంటి పుణ్యకార్యమేదైనా, ఏనాడైనా చేయగలిగారా?" అని మరింత గట్టిగా అడిగింది.

అప్పుడు ఆ వృషభరాజులు రెండూ మల్లెతీగతో ప్రశాంతంగా ఇలా అన్నాయి. "ఓ మల్లెతీగా!' మేము ఏనాడూ ఏ గుడికీ వెళ్లలేదు. ఏ పూజలూ చేయలేదు. మా పనే మాకు దేవుడు. మేము పనిచేసే పొలమే మా దేవాలయం. అక్కడ మేము రోజంతా కష్టపడి





తిరిగి సృజించుకోగలిగే సామర్ధ్యం ఈ చిలుక జన్మకు లేదు. ఇలాంటి జన్మనా, తను కోరుకున్నది?' అని వగస్తూ చిలుక తన జీవితాన్ని అతి భారంగా నెట్టుకొచ్చింది.

రెండవ చిలుక మానవజన్మనెత్తింది కదా, దాని తల్లిదండ్రులు పల్లెలో జీవితాలు గడపలేక, పట్టణానికి వలస పోయారు. అక్కడ అది అనేకమంది పిల్లలలాగే మురికిగుంటల్లో, రోడ్ల మాటున, అర్ధాకలితో పెరగవలసి వచ్చింది. తనను ఊరించిన అద్భుత విద్యావిధానం కొందరికి మాత్రమే అందుతుందని దానికి ఆలస్యంగానైనా, అర్ధమైంది. భగవంతుడు మనిషికి ఇచ్చిన చింతనా శక్తితో అది 'ఎందుకిలా?' అని ప్రశ్నించుకున్నది. 'భగవంతుని సృష్టిలో అందరూ ఒకటికాదూ? మానవులు సృష్టించుకున్న ఈ తారతమ్యాల్ని మనిషిగా తను రూపుమాపలేకపోతే తన జన్మ ఎందుకు?' ఆ చిలుక స్వశక్తితో ఇక గొప్ప నాయకునిగా ఎదిగింది. మానవలోకంలో సత్యానికి, ప్రేమకు ఇంకా స్థానం ఉన్నదని, వాటిని మిగుల్చుకోకపోతే మనందరి జీవితాలూ శిలా సదృశాలే అవుతాయని ప్రవచించింది. దాని మాటలు మెల్లమెల్లగా దాని చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. 'అసమానతలు అమానుషాలు' అన్న భావన పెరిగింది. మానవసమాజం మెల్లగా వెలుగువైపు పయనించింది. తన జీవితం సార్ధకమైందన్న సంతృప్తి దానికి కలిగింది.

వాటిని పిలిచి, "చిలుకల్లారా, మీ స్నేహం కారణంగా మీరు నాకెంతో ప్రియమైనవారైనారు. మీరు స్వర్గలోకాన్ని విడచి వెళ్తున్న సందర్భంగా కోరిన జన్మనొందేలా మీకు వరం ఇవ్వదలచాను. ఏజన్మ కావాలో కోరుకోండి" అన్నాడు.

ఒక చిలుక "మహానుభావా! నీ దర్శనంతో నా జన్మ పావనమైంది. నాకు ఇదివరకటిలాగానే చిలుక జన్మను ప్రసాదించు. అదే అరణ్యంలో నేను మళ్ళీ జన్మించేలా వరమివ్వు" అని అడిగింది. రెండవ చిలుక తనకు మనుష్యజన్మ ప్రసాదించమని వేడుకున్నది. భగవంతుడు "తథాస్తు" అని దీవించాడు. మరుక్షణం ఒకటి చిలుకలాగాను, ఒకటి మనిషిలాగాను భూమిమీద జన్మించాయి.

మొదటి చిలుక అరణ్యంలో జన్మించే సరికి అరణ్యం తగలబడుతున్నది. అక్కడ ఉండవలసిన ముని కుటీరాలు ఏనాడో శిథిలమైనాయి. అరణ్యంలోని చెట్లన్నీ ఏనాడో మనిషివాతనబడి గతించాయి. ఆ అరణ్యంలోంచి బయటపడి ఎంతో శ్రమతో తప్పించుకున్నాయి కొన్ని చిలుకలు. అలా ప్రాణాలతో మిగిలిన చిలుకలకు ఇక ఆహారం కరువైంది. తినేందుకు మధుర ఫలాలు లేవు; గూడు కట్టుకునేందుకు అనువైన చెట్లు కానరావటం లేదు. ఎక్కడ చూసినా కాలుష్యం. 'సుసంపన్నమై, తనను ఊరించి 'రా, రమ్మ'ని పిలిచిన గత జీవితం ఎక్కడున్నది? 'గతం గత:' గతించిన కాలం మళ్ళీ రాదు. సర్వ సంపదలతో తులతూగే అలాంటి జీవితాన్ని





పనిచేయడం ద్వారా ఎంతో పంట పండుతున్నది. దాంతో మేము ఎంతో మంది ఆకలిని తీర్చగలుగుతున్నాము, మా కష్ట ఫలాన్ని పదిమందికి పంచగలుగుతున్నాము. అదే మాకు పుణ్యం. బండరాళ్ళపైనా, గుమ్మాలపైన , జడలలోనూ కాసేపు వేలాడటంలో నువ్వనుకునేంత పుణ్యమేమీ మాకు కనబడటంలేదు. నీ పూలుండేది నాలుగు దినాలే! మిగిలిన కాలమంతా నిన్ను చూసేవాడే ఉండడు కదామ్మా, మల్లెతీగమ్మా? ఇవ్వటంలో ఆనందాన్ని పొందగలగాలి కానీ, ఇవ్వటంద్వారా గర్వాన్ని పెంచుకోకూడదమ్మా!" అన్నాయి అవి చల్లగా.

# మార్పు

*సమాజం గతిశీలంగా ఉంటుంది: ప్రతిదీ, ఎల్లప్పుడూ, మార్పు చెందుతూనే ఉంటుంది. ఒకనాడు ఉన్న పరిస్థితులు మరొకనాడు ఉండవు. అయితే మానవుడు తన స్వీయ కృషితో, పరిస్థితులు తన కోరికను అనుసరించేలా, ఎంతో కొంత మేర, ప్రభావితం చేయగల్గుతాడు; కానీ ఈ మాత్రం శక్తి జంతువులకు, పక్షులకు ఉండదు- అవి చాలావరకూ పరిస్థితులకు లోబడే వర్తించవలసి ఉంటుంది. మోహనయ్య రాసిన ఈ కథ, మానవజీవితపు ఔన్నత్యాన్ని చాటుతున్నది:*

*రచన: బషీర్, ఉపాధ్యాయులు, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*



ఒకానొకప్పుడు ఒక కీకారణ్యంలో అనేక జంతువులు, పక్షులు జీవిస్తూ ఉండేవి. అదే అరణ్యంలో కొన్ని చిలుకల కుటుంబాలు జీవిస్తూ ఉండేవి. అందులో రెండు చిలుకలు చాలా నేస్తంగా ఉండేవి. ఒకదానికోసం మరొకటి ప్రాణం ఇచ్చుకోగలిగినంత గాఢమైన స్నేహం వాటిది. అవి ఆ అడవిలో స్వేచ్ఛగా సంచరిస్తూ వాగులలో స్నానం చేస్తూ, ఆ అడవిలో దొరికే ఫలాలు తింటూ ఉండేవి. ఆ అడవి వాతావరణంలో అవి ప్రకృతినియమాలు మినహా మరే నిబంధనలుగాని,





నియంత్రణలుగాని లేకుండా స్వేచ్ఛగా పెరిగాయి. అంతే కాకుండా వాటికి తోచినమేరకు, వాటి సామర్థ్యం మేరకు అవి ఇతర జంతువులకు, పక్షులకు, సాయం చేసేవి.

ఆ అరణ్యానికి సమీపంలోనే మునీశ్వరుల కుటీరాలు కొన్ని ఉండేవి. ఆ చిలుకలు రెండూ అక్కడక్కడ తిరుగుతూ ఆశ్రమవాసుల దినచర్యల్ని గమనించనారంభించాయి. ఆ మునీశ్వరులు జీవిస్తున్న పద్ధతి, పిల్లలకు విద్యనేర్పే విధానం వాటికి బాగా నచ్చింది. అవి తమలో తాము "అరే, ఈ మానవులు ఎంత అదృష్టవంతులు! వాళ్ళకు మాట్లాడే శక్తిని ప్రసాదించాడు భగవంతుడు. దానితోబాటు విద్యనేర్చుకునే అవకాశాన్నిచ్చాడు. చూడు ఆ పిల్లలు గురువుగారి వద్ద ఎంత చక్కగా విద్యలు నేర్చుకుంటున్నారో!" అని ముచ్చటించుకునేవి.

అలా కాలం గడిచిపోతున్నది; రెండు చిలుకలకూ వయస్సు మీద పడుతున్నది. వాటి స్నేహం మరింత బలపడి కొనసాగింది. వాటిలో ఒక చిలుకకు తానూ చదువుకోవాలనే కోరిక మరింత బలంగా కలిగింది. కాలం గడచిపోయింది; రెండు చిలుకలూ చనిపోయాయి.

మరణానంతరం వాటి మంచి హృదయాలకు అనుగుణంగా వాటికి స్వర్గ ప్రాప్తి కలిగింది. అలా స్వర్గంలోకూడా వాటి మైత్రి కొనసాగింది. ఆ చిలుకల మైత్రికి సంతోషపడిన భగవంతుడు కొంతకాలం తరువాత